ప్రజాశక్తి
మంగళవారం 14 మే 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ఫైటింగ్..ఫైరింగ్..

- పోలింగ్‌లో పలు చోట్ల ఘర్షణలు..
- పలువురి తలలకు గాయాలు
- పుల్లలచెరువు మండలం, శతకోడులో రాళ్లు విసురుకున్న వైసిపి, టిడిపి శ్రేణులు
- ముటుకులలో పోలింగ్‌బూత్‌లోనే పోలీసుల రెండు రౌండ్ల కాల్పులు
- దర్శిలో ఈవీఎం ధ్వంసం చేసిన యువకుడిపై క్రిమినల్ కేసుకు ఆదేశం
- వైసిపి నేతలు దాడి చేశారని అభ్యర్థి లక్ష్మి ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో, బాపట్ల

ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో పలు చోట్ల ప్రధానంగా వైసిపి, టిడిపి నేతల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పలు పోలింగ్ బూతుల్లో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. పలువురి తలలు పగిలాయి. కొన్ని చోట్ల పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. పుల్లలచెరువు మండలం, ముటుకులలోని పోలింగ్‌బూత్‌లోనే పోలీసులు రెండు రౌండ్లు కాల్పులు జరపాల్సి వచ్చింది. దీంతో బుల్లెట్లు నేలకు తగిలి.. పెచ్చులు అక్కడ ఉన్న ముగ్గురు టిడిపి కార్యకర్తలకు తగలడంతో వారికి గాయాలయ్యాయి.

జిల్లాలో పలు నియోజకవర్గాల్లో నువ్వానేనా అన్నట్లుగా ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకున్నాయి. దర్శి నియోజకవర్గం, బొట్లపాలెంలో రెండు గ్రూపుల మధ్య ఘర్షణ జరిగింది. తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది. తెలుగుదేశం కార్యకర్త తలకు గాయమైంది. సమాచారం తెలియగానే తెలుగుదేశం అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి అక్కడకు చేరుకొని మహిళలతో కలిసి ధర్నాకు దిగారు. వైసిపి అభ్యర్థిపై విమర్శలు చేశారు. తనపైనా దాడికి యత్నించారని ఆరోపించారు. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చి పోలింగును కొనసాగించారు. దర్శి పట్టణంలోని 132వ బూతులో ఈవీఎంను ధ్వంసం చేసిన వీసీరెడ్డి అనే యువకుడిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. పుల్లలచెరువు మండలం, శతకోడులో రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. రాళ్లు రువ్వుకున్నారు.కాసేపు ఉద్రిక్తతలు తలెత్తాయి. ముటుకులలోని పోలింగ్ బూత్‌లో టిడిపి, వైసిపి కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకోగా.. నివారించేందుకు పోలీసులు బూత్‌లోనే రెండు రౌండ్ల కిందకు కాల్పులు జరిపారు. బుల్లెట్లు కింద తగిలి.. పెచ్చులూడి అవి అక్కడి టిడిపి కార్యకర్తలకు తగలడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. సిఎస్‌పురంలో 84వ బూతు వద్ద రెండు గ్రూపుల మధ్య ఘర్షణ జరిగింది. కొమరోలులోనూ తెలుగుదేశం, వైసిపి వర్గాల మధ్య మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. పొదిలి మండలం, నందిపాలెంలో టిడిపి, వైసిపి గ్రూపుల మధ్య ఘర్షణలో ముగ్గురు తెలుగుదేశం కార్యకర్తలకు గాయాలయ్యాయి. టిడిపి అభ్యర్థి కందుల తనయుడి కారుపై దాడి చేయగా అద్దాలు పగిలాయి. రాచర్ల మండలం అచ్చంపేటలో కర్రలతో కొట్టుకున్నారు. బాపట్ల జిల్లాలోనూ చీరాలతో పాటు సంతమాగులూరు, వేమూరు, మార్టూరు, కర్లపాలెం తదితర ప్రాంతాల్లో ప్రధాన పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి.

పుల్లలచెరువు, శతకోడులో రాళ్లదాడిలో గాయపడిన వ్యక్తి

ధ్వంసమైన ఆమంచి కారు అద్దాలు

చీరాలలో ఉద్రిక్త వాతావరణం

- టిడిపి అభ్యర్థి కారు అద్దాలు పగలగొట్టిన వైసిపి కార్యకర్తలు
- కాంగ్రెస్ అభ్యర్థి ఆమంచి జీపు అద్దాలు కూడా ధ్వంసం

3లో

మార్టూరులో జరిగిన ఘర్షణలో తలకు గాయమై.. చికిత్స పొందుతున్న వ్యక్తి

ఓటెత్తారు..

- పలు చోట్ల ఈవీఎంలు మొరాయించినా.. ఓపిగ్గా ఓటేసిన ప్రజలు
- సాయంత్రం 6 గంటల తర్వాత కూడా కొనసాగిన క్యూలు

ఓటేసిన ప్రకాశం, బాపట్ల కలెక్టర్లు దినేష్‌కుమార్, రంజిత్‌బాషా, బాపట్ల ఎస్పి వకుల్‌జిందాల్

నడవలేని వృద్ధురాలిని చేతులతో ఎత్తుకొని పోలింగ్ కేంద్రానికి తీసుకెళుతున్న అద్దంకి రూరల్ సిఐ

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో, బాపట్ల జిల్లా

సోమవారం ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభం కాగా ఎండల భయంతో ఓటర్లు ఆరు గంటలకే కేంద్రాల వద్ద క్యూలో ఉన్నారు. ఈవీఎంలు వేగంగా పనిచేయనందున పోలింగ్ మందకొడిగా సాగింది. కొన్ని కేంద్రాల్లో ఒక్కొక్కరికి ఐదు నిమిషాలు కూడా పట్టింది. దీంతో ఎండ లోనే ఓటర్లు బారులు తీరారు. నిలబడలేక ఇబ్బందులు పడ్డారు. కొందరు ఇళ్లకు వచ్చి సాయంత్రం వెళ్లి ఓటేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ బారులు కొన సాగాయి. మధ్యాహ్నం కొంత తగ్గినా మళ్లీ సాయంత్రం 4 గంటల తర్వాత కేంద్రాల వద్ద పెద్దఎత్తున బారులు కనిపించాయి. ఓటేసేందుకు ఓటర్లు ఎగబడ్డారు. ఈవీఎంలు సక్రమంగా పనిచేయనందున అనేక కేంద్రాల్లో సాయంత్రం ఆరు గంటల తర్వాత కూడా వందలసంఖ్యలో ఓటర్లు బారులు తీరే ఉన్నారు. కొన్ని కేంద్రాల్లో రాత్రిపూట కూడా ఓటింగ్ జరిగింది. ప్రతి కేంద్రంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇక కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కొరవడ్డాయి. ఎండలకు తగినట్లుగా నీరు, మజ్జిగ వంటివి అందుబాటులో లేవు. దుకాణాలు మూయించారు. దీంతో తాగడానికి నీళ్లకూడా దొరక్క పట్టణాల్లో ఇక్కట్లు పడ్డారు. కేంద్రాల వద్ద పోలీసులూ తక్కువగానే ఉన్నారు. క్యూలో నిలుచోలేక కూడా కొన్నిచోట్ల గొడవలు పడ్డారు. మహిళలు కీచులాడు కున్నారు. అభ్యర్థులందరూ ఓటేశారు. ఒంగోలు పార్లమెంటు టిడిపి అభ్యర్థి మాగుంట ఒంగోలులోని రామ్‌నగర్ లో ఓటేశారు. వైసిపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి చంద్రగిరి నియోజకవర్గం, తుమ్మలగుంటలో ▶ 2లో

కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధురాలిని వీల్ చైర్‌లో పోలింగ్ కేంద్రం వద్దకు తీసుకెళ్లేందుకు సహకారం అందిస్తున్న స్పెషల్ ఫోర్స్ పోలీస్

పోలింగ్ ప్రశాంతం

- అవగాహన కార్యక్రమాలతో పెరిగిన పోలింగ్ శాతం
- జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్.దినేష్‌కుమార్

మాట్లాడుతున్న ఏఎస్.దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో చెదురుమొదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. సోమవారం రాత్రి కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో చెదురుమదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగిందన్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు సూచనలు, ఆదేశాలు ఇస్తూ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకున్నామన్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైన మొదటి మూడు గంటల్లో ఓటర్లు పెద్దసంఖ్యలో వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారన్నారు. పిఒలు, ఏపిఒలు, ఒపిఒలు చాలా చక్కగా పనిచేశారన్నారు. వెబ్‌కాస్టింగ్ ▶ 2లో

ప్రకాశం జిల్లాలో ఓటింగ్ శాతం

నియోజకవర్గం	మొత్తం ఓట్లు	పోలింగ్ శాతం
(సోమవారం రాత్రి 11.30 వరకు)		
యర్రగొండపాలెం	2,07,214	81.58
దర్శి	2,26,370	83.89
ఎస్ఎన్‌పాడు	2,14,638	86.17
ఒంగోలు	2,40,242	82.15
కొండపి	2,39,609	79.93
మార్కాపురం	2,14,608	84.08
గిద్దలూరు	2,39,719	81.43
కనిగిరి	2,40,079	81.87
మొత్తం	18,22,479	72.15

సంతనూతలపాడులో బారులు తీరిన మహిళా ఓటర్లు

ఓటెత్తారు..

(మొదటిపేజీ తరువాయి)

ఓటేశారు. కలెక్టర్ దినేష్ కుమార్ కుటుంబసభ్యులతో ఓటుహక్కు వినియోగించుకు న్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ దర్శిలో తన కుమారుడు అభ్యర్థి శివప్రసాద్‌రెడ్డితో కలిసి ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఒంగోలులో ఇరుపార్టీల అభ్యర్థులు బాలినేని శ్రీనివాసరెడ్డి, దామచర్ల జనార్ధన్ ఓటుహక్కు విని యోగించుకున్నారు. కేంద్రాలను సందర్శించారు.

పోలింగు శాతాలు

పోలింగ్ మందకొడిగా సాగినా సాయంత్రానికి వేగం పుంజుకుంది. సాయంత్రం 6 గంటలకు 8 అసెంబ్లీల పోలింగు 74.27 శాతం నమోదు కాగా పార్లమెంటుకు 73.65 శాతం జరిగింది. ఉదయం 9 గంటలకు అసెంబ్లీలకు 9.83 శాతం కాగా పార్లమెంటుకు 9.67శాతం జరిగింది. మధ్యాహ్నం ఒంటి గంటకు అసెంబ్లీలకు 39.46 శాతం జరగ్గా పార్లమెంటుకు 40 శాతం నమోదైంది. మధ్యాహ్నం తర్వాత 30శాతంపైగా పోలింగ్ జరిగింది. ఇక 6 గంటల తర్వాత కూడా కేంద్రాల్లో పోలింగ్ కొనసాగింది.

మొరాయించిన ఇవిఎంలు

బాపట్ల జిల్లా: ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటలకు ప్రారంభ కావలసి ఉంది. కానీ చాలా చోట్ల ఇవిఎంలు వెంటనే పనిచేయలేదు. కొందరు పోలింగ్ సిబ్బందికి ఇవిఎంల గురించి సరైన అవగాహన లేక ఇబ్బందులు పడ్డారు. కొన్ని చోట్ల బ్యాటరీలు పనిచేయలేదు. పోలింగ్ ఆలస్యం కావడంతో ఉదయాన్నే ఓటు వేసి వెళదామని వచ్చిన ఓటర్లు బారులు తీరారు. ఎండ ఎక్కువగా ఉండటంతో పోలింగ్ మందగొడిగా సాగింది. జిల్లాలో ఉదయం 9 గంటలకు 11.36 శాతం, 11 గంటలకు 26.80 శాతం, మధ్యాహ్నం 1 గంటకు 44.45, సాయంత్రం 3 గంటలకు 59.84 శాతం, 5 గంటలకు 72.14 శాతం పోలింగ్ నమోదు అయింది. చీరాల నియోజకవర్గంలో ఉదయం నుంచి అతి తక్కువ పోలింగ్ శాతం నమోదు అవుతూ వచ్చింది.

పోలింగ్ ప్రశాంతం

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా పరిశీలిస్తూ ఏదైనా చెదురుమదురు సంఘటనలు జరిగినప్పుడు వెంటనే స్పందిస్తూ పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. సాయంత్రం 6 గంటల లోపు పోలింగ్ కేంద్రాల క్యూలైన్లలో చేరుకున్న ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోంచుకునేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా యంత్రాంగం చేపట్టిన ఓటరు అవగాహన కార్యక్రమాలతో జిల్లాలోని అర్బన్ ఏరియాలో ఓటింగ్ శాతం పెరిగిందన్నారు.

యువ ఓటర్లు ఎక్కువ సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా పోలింగ్ విధులు నిర్వర్తించిన పోలింగ్ సిబ్బందికి, సహకరించిన ప్రజలందరికి కతజ్ఞతలు కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎన్నికలలో తీసుకున్న చర్యలను జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ సాధారణ పరిశీలకులకు వివరించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సందర్శించిన సాధారణ పరిశీలకులకు కలెక్టర్ ఎన్నికల జరిగిన తీరు, తీసుకున్న భద్రతా చర్యలను ఆయన వివరించారు.

మార్కాపురంలో 84 శాతం పోలింగ్

ప్రజాశక్తి-మార్కాపురం

పలు ప్రాంతాల్లో స్వల్ప వివాదాలు మినహా సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా సాంది. నియోజకవర్గ వ్యాప్తంగా 2,14,608 మంది ఓటర్లు ఉన్నారు. రాత్రి 11 గంటల సమయానికి 84 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. రాత్రి సమయంలో పోలింగ్ ముగిసే సరికి 85 శాతం నమోదయ్యే అవకాశం ఉంటుందని అంచనా. నియోజకవర్గంలో మొత్తం 257 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయి. రాత్రి ఎనిమిది గంటల సమయానికి 157 పోలింగ్ స్టేషన్‌లలో పోలింగ్ ముగియగా మరో 100 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరుగుతోంది. ఓటింగ్ పూర్తి స్థాయిలో ముగిసే సరికి రాత్రి 10 గంటలు దాటే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. తెల్లవారు జామున 5:30 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఆ తరువాత ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమైంది. ఉదయాన్నే వాతావరణం చల్లగా ఉండటంతో ముందుగా ఓటువేస్తే ఎండ తీవ్రత తప్పించుకోవచ్చని పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు చేరుకున్నారు. అందరూ అదే విధంగా అనుకోవడంతో ఓటర్లు చాంతాడులా బారులు తీరడం జరిగింది. గంటల తరబడి నిలబడలేని ఓటర్లు ఇంటికి చేరుకున్నారు. మధ్యాహ్నం వేళ ఎండ తీవ్రత అధికమైంది. ఆ సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తక్కువగా ఉన్నారు. సాయంత్రం 4 గంటల సమయంలో మరలా ఓటర్ల రద్దీ పెరిగింది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తున్నందున ఒక్కో ఓటు వేసేందుకు 10 నిముషాల సమయం పడుతోంది. మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం. పోలింగ్ కేంద్రాల వద్ద గొడవలు జరగకుండా ఉండేందుకు పోలీస్ మొబైల్ వాహనాలు చక్కర్లు కొడుతూనే ఉన్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా ఓటింగ్ సరళిని మార్కాపురం సబ్ కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్ మీనా సబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ పద్ధతి ద్వారా వీక్షించారు.

మార్కాపురం పట్టణంలోని వైసిపి అభ్యర్థి అన్నా వెంకటరాంబాబు పట్టణంలోని 80వ పోలింగ్ కేంద్రంలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. జవహర్‌నగర్ కాలనీలో టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు. గిద్దలూరు వైసిపి అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కెపి కొండారెడ్డిలు ఎస్సీబీసీ కాలనీలోని పోలింగ్ కేంద్రంలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎపిఐఐసి ఛైర్మన్ జంకె వెంకటరెడ్డి, ఎపి ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్‌అలీబేగ్ మార్కాపురంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మార్కాపురం ఓటరు. ఆయన కొండపిలో పోటీలో ఉన్నారు. సుదూర ప్రాంతంలో ఉన్న మంత్రి సురేష్ ఓటు హక్కును వినియోగించుకోలేక పోయారు.

ఓటుహక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే కొండారెడ్డి

పోలింగ్ సమయంలో గొడవలు

ఆన్‌లైన్ ద్వారా ఓటింగ్ సరళి వీక్షిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

మార్కాపురం నియోజకవర్గంలో అక్కడక్కడా గొడవలు జరిగాయి. నియోజకవర్గ పరిధిలోని నందిపాలెంలో టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి తనయుడు విఘ్నేష్‌రెడ్డిపై దాడి జరిగింది. ఆయన కారు అద్దాలు అక్కడ వైసిపి శ్రేణులు పగులగొట్టారు. అంతకు ముందు నందిపాలెంలో వైసిపి-టిడిపి శ్రేణుల మధ్య గొడవ జరిగింది. విషయం తెలుసుకున్న విఘ్నేష్‌రెడ్డి అక్కడకు చేరుకున్నారు. టిడిపి మద్దతుదారులతో గొడవలో పాల్గొడంతో దాడి జరిగింది. మార్కాపురం పట్టణంలోని 39వ పోలింగ్ కేంద్రంలో చనిపోయిన వ్యక్తి ఓటును టిడిపికి చెందిన ఓ వ్యక్తి ఓటు వేసేందుకు రాగా... వైసిపి ఏజెంటు మున్వర్ అడ్డుకున్నారు. ఆ సమయంలో అక్కడ గొడవ మొదలైంది. ఆ గొడవను నివారించేందుకు ఆ పోలింగ్ బూత్ పరిధిలోని టిడిపి నాయకుడు నాగూర్, వైసిపికి చెందిన 9వ వార్డు కౌన్సిలర్ సిరాజ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాయంత్రం 6 గంటల తరువాత వారిని పోలీస్ స్టేషన్ నుంచి పంపించారు. సాయంత్రం 6:30 గంటల సమయంలో టిడిపికి చెందిన వ్యక్తులు 39వ పోలింగ్ కేంద్రంలో ఏజెంటుగా ఉన్న మున్వర్‌తో పాటు అతని సోదరుడిపై దాడి చేశారు. మున్వర్‌కు తల పగిలింది. దీంతో మార్కాపురంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. వివేకానంద స్కూల్ వద్ద పెద్ద గొడవే జరిగింది. వైసిపికి చెందిన వారిపై టిడిపి నేతలు దాడి చేశారు. విషయం తెలుసుకున్న వైసిపి శ్రేణులు గొడవ ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ ఉన్న టిడిపి నేతలపై దాడి చేయడం జరిగింది. వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో గొడవ సద్దుమణిగింది.

ఇదే గొడవ చిలికి చిలికి గాలివానలా మారే ప్రమాదం ఉందని తెలుస్తోంది. టిడిపి నేతల దాడిలో గాయపడినవారు ప్రభుత్వ సర్వజన హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారన్న విషయం తెలుసుకున్న వైసిపి అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, ఆయన తనయుడు కృష్ణ చైతన్యలు పరామర్శించారు.

స్వల్ప వివాదం మినహా పోలింగ్ ప్రశాంతం

ప్రజాశక్తి-పొదిలి

మండలంలో సోమవారం నాటి ఎన్నికల పోలింగ్ స్వల్ప వివాదం మినహా ప్రశాంతంగా ముగిసింది. నందిపాలెం గ్రామంలో పోలింగ్ కేంద్రం వద్ద జరిగిన చిన్నపాటి వివాదం ఘర్షణకు దారితీయగా ముగ్గురు టిడిపి కార్యకర్తలకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న కందుల నారాయణరెడ్డి కుమారుడు విగ్నేష్‌రెడ్డి వాహనంపై వైసిపి మూకలు రాళ్లతో దాడి చేయగా వాహనం దెబ్బతింది. కాగా మొత్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 6 గంటల సమయానికి పాములపాడు, గొల్లపల్లి, కుంచేపల్లి మరికొన్ని గ్రామాల్లో పోలింగ్ కొనసాగుతూ ఉంది. ఉదయం 6 గంటలకే పోలింగ్ కేంద్రాల వద్దకు బారులు తీరిన ఓటర్లకు తెల్లవారుజామున కురిసిన భారీ వర్షం కొంత ఆటంకం కలిగించింది. తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో మండలంలో కురిసిన భారీ వర్షం కారణంగా పోలింగ్ కేంద్రాల పరిసరాలు జలమయమయ్యాయి. పొదిలి నగర పంచాయతీ పరిధిలోని కాటూరివారిపాలెం 239 పోలింగ్ కేంద్రంలో ఉదయం మాక్ పోలింగ్ సందర్భంగా ఈవీఎం మొరాయించడంతో ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తున్న సిబ్బందికి ఆటంకాలు ఎదురై అరగంటకు పైగా ఆలస్యంగా ప్రారంభమైంది. పొదిలి పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో వర్షపు నీరు నిండిపోవడంతో ప్రజలు పోలింగ్ కేంద్రాల వద్దకు ముందుగా వచ్చినప్పటికీ ఓటు వినియోగించుకోవడంలో ఆలస్యం జరిగింది. మొత్తంగా సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వారికి స్లిప్పులు పంపిణీ చేసి ఓట్లు వేసేందుకు అధికారులు ఏర్పాటు చేశారు.

పొదిలిలో బారులు తీరిన ఓటర్లు

పోటెత్తిన ఓటర్లు

గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి సాధారణ ఎన్నికలకు ఓటర్లు ఉదయం 6 గంటలకే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు.

గత రెండు రోజులుగా ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు వారి వారి స్వగ్రామాలకు చేరుకొని పోలింగ్‌లో పాల్గొన్నారు. పొదిలి పట్టణంతో పాటు గ్రామాలలో భారీగా పోలింగ్ నమోదయింది. మండలంలోని మొదటి పోలింగ్ కేంద్రం 192 ఈగలపాడులో మొత్తం 980 ఓట్లకు గాను 850 పోలయ్యాయి. పొదిలి పట్టణంలో పలు కేంద్రాల్లో కూడా 90 శాతం ఓట్లు నమోదు అయ్యాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ పర్యాయం స్థానిక సంస్థల ఎన్నికలతో పోటీపడి వలస ఓటర్లకు రాకపోకలకు ప్రయాణ చార్జీలు ఇవ్వడంతో పొదిలి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలోని ఒక పోలింగ్ కేంద్రంలో 90 శాతం నమోదయింది. గ్రామాలలో ఈ పరిస్థితి ఇంకా పెరిగే అవకాశం ఉంది. అక్కచెరువులో పోలింగ్ ఆరు గంటల సమయానికి సుమారు 300 మంది లైన్‌లో ఉన్నారు. మల్లవరంలో 200 మంది, ఇతర గ్రామాల్లో కూడా వందలాదిమంది ఓటర్లు ఓటు వేసేందుకు లైన్లో ఉన్నారు. దీంతో మొత్తంగా 80 శాతం పైగా పోలింగ్ జరగవచ్చని అంచనా.

ప్రజాశక్తి 3
మంగళవారం 14 మే 2024

టిడిపి, వైసిపి ఏజెంట్ల మధ్య ఘర్షణ

ఒకరికి గాయాలు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఓ ఓటు విషయంలో అభ్యంతరం కారణంగా చెలరేగిన గొడవ ఘర్షణకు దారితీసింది. పట్టణంలోని 39, 40 పోలింగ్ కేంద్రాల్లో ఓ వ్యక్తి ఓటును వేయడానికి మరొక వ్యక్తి వచ్చారనే అనుమానంతో టిడిపి ఏజెంటు అభ్యంతరం వ్యక్తం తెలిపారు. దీంతో పోలింగ్ అధికారులు, పోలీసులు ఇరుపార్టీల ఏజెంట్లకు సర్దిచెప్పి సజావుగా పోలింగ్ జరిగేందుకు సహకరించాలని కోరారు. దీంతో తీవ్ర కోపానికి లోనైన టిడిపికి చెందిన ఏజెంట్లు ఇబ్రహీం ఖాన్, నాగూర్ ఖాన్ వైసిపికి చెందిన ఏజెంట్లు షేక్ మున్వర్, షేక్ అష్రాఫలి, షేక్ ఇబ్రహీంతో గొడవకు దిగారు కర్రలు, రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో వైసిపి ఏజెంట్ షేక్ మున్వర్ తలకు తీవ్ర గాయమైంది. మున్వర్ సోదరులైన అష్రఫ్ అలీ, ఇబ్రహీంపై టిడిపి ఏజెంట్లు దాడి చేశారు. క్షతగాత్రులను పోలీసులు హుటాహుటిన ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అందరినీ చెదరగొట్టారు. పోలింగ్ సమయం ముగిసిపోవడంతో ఓటర్లు ఎవరూ పోలింగ్ స్టేషన్ వద్ద లేకపోవడంతో పోలింగ్ ప్రక్రియను నిలిపివేసి ఇవిఎంలను భద్రపర్చి స్ట్రాంగ్ రూముకు తరలించే ఏర్పాట్లు చేశారు.

ఘర్షణలో గాయపడిన మున్వర్

ధర్నా నిర్వహిస్తున్న టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

బొట్లపాడులో ఘర్షణ

- ఐదుగురికి గాయాలు
- ధర్నా చేసిన టిడిపి అభ్యర్థి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

మండల పరిధిలోని బొట్లపాలెం 156 పోలింగ్ కేంద్రంలో ఏజెంట్ల మధ్య గొడవ జరిగింది. చివరకూ అది ఘర్షణకు దారితీసింది. అనంతరం పోలింగ్ కేంద్రం బయట వైసిపి వారు టిడిపి వారిని కర్రలతో కొట్టారు. దీంతో ఐదుగురికి గాయాలయ్యాయి. ఈ విషయం గురించి తెలుసుకున్న టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చి లోపల కూర్చున్నారు. దీంతో ఆమెకు బయటకు పంపాలని వైసిపి నాయకలు పోలీసులను కోరారు. దీంతో లక్ష్మికి, వైసిపి వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. డిఎస్‌పి అశోక్ వర్ధన్‌రెడ్డి అక్కడికి చేరుకొని గొట్టిపాటి లక్ష్మికి సర్ది చెప్పి బయటకు పంపారు. అనంతరం ఆమె గ్రామంలోని రామాలయం వద్దకు వచ్చే సరికికి గొట్టిపాటి భరత్ కూడా అక్కడికి వచ్చారు. క్షతగాత్రులతోత కలిసి అక్కడ ధర్నా చేపట్టారు. వైసిపి వారు కూడా పోటీగా ధర్నా నిర్వహించారు. పోలీసులు సర్దిచెప్పి గొట్టిపాటి లక్ష్మి అక్కడ నుంచి పంపారు. అనంతరం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. దర్శి 132వ పోలింగ్ కేంద్రంలో వార్డు కౌన్సిలర్, టిడిపికి చెందిన వేమిరెడ్డి చెన్నారెడ్డి (విసిరెడ్డి), ఇవిఎంను నేలకేసి కొట్టారు. పోలీసులు స్పందించి అతన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అతనిపై క్రిమినల్ కేసులు పెట్టినట్లు పోలీసులు తెలిపారు. ఆ ఇవిఎం బాగానే పని చేయడంతో తిరిగి పోలింగ్ నిర్వహించారు. దర్శి మండలం తూర్పు వీరపాలెం పోలింగ్ కేంద్రం వద్ద ఇరుపార్టీల వారు వాగ్వాదానికి దిగడంతో పోలీసులు బయటకు పంపారు.

శతకోడులో రాళ్లు రువ్వుకున్న

వైసిపి,టిడిపి కార్యకర్తలు

- ముటుకులలో పోలీసుల కాల్పులు
- ఓ వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైసీపీ, టిడిపి నాయకుల మధ్య వివిధ గ్రామాల్లో ఘర్షణలు చోటు చేసుకున్నాయి. పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించడంతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగలేదు. శతకోడు గ్రామంలో వైసీపీ, టిడిపి వర్గీయులు ఘర్షణ పడ్డారు. ఒకరిపై ఒకరు రాళ్లు విసురుకున్నారు. ఈ ఘటనలో వైసీపీకి చెందిన కిలారి క్రిష్ణ, మరొకరికి గాయాలయ్యాయి. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ఓటింగ్ సరళిని పరిశీలించడానికి ముటుకుల పోలింగ్ కేంద్రంలోకి వెళ్లగా టిడిపి వర్గీయులు ఆయనను బయటకు పంపాలని గొడవకు దిగారు. దీంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టే క్రమంలో రెండు రౌండ్లు కాల్చారు. దీంతో టిడిపికి చెందిన బండారు క్రిష్టయ్యతో పాటు మరో ముగ్గురికి గాయాలయ్యాయి. మర్రివేముల గ్రామంలోనూ టిడిపి, వైసీపీ వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. నరజాముల తాండాలోనూ ఘర్షణ జరిగింది. ఎస్ఐ ఫిరోజ్ ఫాతిమా ఆధ్వర్యంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

పోలీసుల కాల్పుల కారనంగా రాళ్లు తగిలి గాయపడిన వ్యక్తి

మంత్రి సురేష్‌ను అడ్డుకున్న టిడిపి నాయకులు

మంత్రి సురేష్ అడ్డగింత

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాత శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని అయ్యప్ప నగర్ పోలింగ్ కేంద్రం వద్ద వైసిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి, మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఎన్నికల ప్రచారం చేస్తున్నారని టిడిపి అడ్డుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చిన ఓటర్లకు మంత్రి సురేష్ దండం పెట్టాడు. అదే సమయంలో ఆయనతో పాటు వైసిపి నాయకుడు కూడా అక్కడికి వచ్చారు. దీంతో టిడిపి నాయకులు అక్కడకు చేరుకొని పోలింగ్ కేంద్రం వద్ద ప్రచారం ఏమిటని మంత్రి అడిగారు. అయినప్పటికీ ఆయన మౌనంగా దండం పెడుతూ వెళ్లిపోయాడు. దీంతో టిడిపి నాయకులు మంత్రిని ముట్ట చుట్టారు. దీంతో టిడిపి, వైసిపి నాయకుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. పోలీసులు ఇరుపార్టీల నాయకులకు సర్ది చెప్పారు. అనంతరం మంత్రి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

వైసిపి నాయకుడిపై దాడి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

వైఎస్ఆర్‌టియుసి జిల్లా అధ్యక్షుడు మేకల చిన్న తిరుపతి (బాలు)పై టిడిపి కార్యకర్తలు దాడి చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సిఎస్‌పురం జిల్లా పరిషత్ హై స్కూల్‌లోని 84వ పోలింగ్ బూత్ వద్ద ఈ ఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలింగ్ కేంద్రంలో వైసిపి ఏజెంట్లపై టిడిపి ఏజెంట్లు దౌర్జన్యం చేస్తున్నట్లు తెలియడంతో చిన్నతిరుపతి అక్కడికి వెళ్లగా టిడిపి నాయకులు, కార్యకర్తలు దాడి చేసి గాయపరిచారని వైసిపి నాయకులు తెలిపారు. వైసిపి నాయకులు కార్యకర్తలు పోలింగ్ బూత్ లో ఉన్న తమ ఏజెంట్ల పై దాడి చేశారని దీంతో తాము ఎదురుదాడి చేసినట్లు టిడిపి నాయకులు కార్యకర్తలు తెలిపారు. ఈ ఘటన గురించి ఎస్ఐ ప్రేమ్‌కుమార్‌ను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని తెలిపారు.

నిందితుడిపై కేసు నమోదు

ప్రజాశక్తి -మద్దిపాడు

పోలింగ్ కేంద్ర సమీపంలో డబ్బులు పంచుతున్న టిడిపి నాయకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ మహేష్ వివరాల ప్రకారం... మండల పరిధిలోని లింగంగుంట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కష్ణ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ఓటర్లకు డబ్బు పంచుతూ ప్రలోభాలకు గురి చేస్తున్నాడు. ఈ విషయం గురించి స్థానిక వైసిపి నాయకులు ఎస్ఐకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ ఘటనా స్థలానికి చేరుకొని టిడిపి నాయకుడి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కందుల విగ్నేష్ రెడ్డి కారుపై దాడి

ప్రజాశక్తి-పొదిలి

మండల పరిధిలోని నంది పాలెం పోలింగ్ కేంద్రం వద్ద టిడిపి, వైసిపి నాయకుల మధ్య స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది. పొదిలి ఎస్ఐ కోటయ్య తెలిపిన వివరాలు ప్రకారం... పోలింగ్ కేంద్ర వద్ద భారీగా గుమికూడిన ఓటర్లను అదుపు చేసే ప్రయత్నంలో భాగంగా టిడిపి వైసిపి వర్గీల మధ్య జరిగిన స్వల్ప వివాదం ఘర్షణకు దారి తీసింది అన్నారు. ఈ ఘర్షణలో ముగ్గురు టిడిపి కార్యకర్తలకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ విషయం తెలిసి అక్కడికి చేరుకున్న కందుల నారాయణరెడ్డి కుమారుడు విగ్నేష్ రెడ్డి వాహనంపై రాళ్ల దాడి చేశారు. ఈ దాడిలో కారు అద్దాలు ధ్వంసమయ్యాయి.

ఎన్నికల చిత్రాలు

శింగరాయకొండలో ఓటు వేసేందుకు స్ట్రక్చర్‌పై వచ్చిన వృద్ధురాలు

శింగరాయకొండలో ఓటు వేసేందుకు చంటి పిల్లలతో వచ్చిన మహిళలు

దర్శిలో ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళలు

నాగులుప్పలపాడులో బారులు తీసిన మహిళలు

సార్వత్రిక సమరం

ఓటు హక్కును వినియోగించుకున్న గొట్టిపాటి రవికుమార్

ఓటు వేసిన గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ స్థానిక భవాని సెంటర్లోని రామయ్య పంతుల బడిలోని 155వ పోలింగ్ బూతులో తన ఓటు హక్కుసోమవారం వినియోగించుకున్నారు. ఓటు వేసిన అనంతరం పోలింగ్ బూత్ వెలుపల ఆయన మాట్లాడారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు, బిజెపి కలసి ఏర్పాటు చేసుకున్న కూటమికి మద్దతు ఇస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

అశోక్ బాబుతో టిడిపి నాయకులు వాగ్వివాదం

టిడిపి కార్యకర్తలతో వాగ్వివాదం

ప్రజాశక్తి - కొల్లూరు

స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలోని 149వ బూతు వద్ద వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు వచ్చి పరిశీలిస్తున్న సమయంలో పాఠశాల ఎదురుగా ఉన్న పెట్రోల్ బంక్ వద్ద టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎక్కువగా గుమి కూడి ఉన్నారు. అశోక బాబు వారి దగ్గరికి వెళ్లి మీరు ఎందుకు ఇక్కడ ఉన్నారని ప్రశ్నించారు. దీంతో గొడవ మొదలైంది. అదే సమయంలో అశోక బాబు కారుపై కొందరు చెప్పులు, ఇటుక రాళ్లు విసరడంతో గొడవ మరింత ఎక్కువ అయ్యింది. పోలీసులు జోక్యం చేసుకుని ఇరి పార్టీ కార్యకర్తలను చదరగొట్టారు.

ఏట్రావారిపాలెంలో ఘర్షణ

ప్రజాశక్తి - కర్లపాలెం

మండలంలోని ఏట్రావారిపాలెంలోని 134, 135 పోలింగ్ బూతుల వద్ద ఇరువర్గాలు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. వైసిపి నాయకులు పిట్టు శేఖర్‌రెడ్డి, ఏజెంట్ ఏట్రా శ్రీనివాసరెడ్డి 134వ బూతులో ఏజెంటు ఇద్దరిపై టిడిపికి చెందిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. దాడిలో ఇద్దరికి గాయాలు అయ్యాయి. మాజీ ఎంఎల్ఎ ప్రస్తుతం రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు చీరాల గోవర్ధన్‌రెడ్డి వచ్చి ఓటర్లను ప్రలోభపెడుతున్నాడనే కారణంతో వైసిపి నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరువ వర్గాల మధ్య గొడవ ఘర్షణకు దారితీసింది. ప్రస్తుతం వీరిద్దరూ స్థానిక ప్రవేటు హాస్పటల్లో చికిత్స పొద్దుతున్నారు. నర్రవారిపాలెం, ప్యార్లీ, కొత్తనందాయపాలెం గ్రామాల్లో టిడిపి, వైసిపి శ్రేణుల మధ్య గర్షణ చోటు చేసుకుంది.

టిడిపి, వైసిపి నేతల మధ్య రగడ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

వైసిపి నాయకుడు ఉప్పలపాటి అనిల్ కోనంకి హైస్కూల్ లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్నాడు. ఆ సమయంలో టిడిపికి చెందిన కొంతమంది యువకులు అనిల్‌తో ఘర్షణ పడ్డారు. అక్కడే ఉన్న కోనంకి సర్పంచ్ జొన్నలగడ్డ రేణుక భర్త గురవయ్య, అనిల్ సోదరుడు ఉప్పలపాటి శేషగిరిరావు అడ్డు వెళ్లారు. దీంతో ఒక్క సారిగా వివాదం పెరిగి రాళ్లు, కర్రలతో దాడి చేయడంతో గురవయ్య, శేషగిరిరావు తలకు గాయాలైనాయి. ఈ ఘటనతో ఓటర్లు బెంబేలెత్తిపోయారు. పోలీసులు తక్కువగా ఉండటంతో మార్టూరు సీఐ రాజశేఖరరెడ్డికి సమాచారమివ్వడంతో అక్కడికి చేరుకొని ఇరు వర్గాలను చెదరగొట్టారు. గాయపడ్డ వారిని మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం గుంటూరు జిజిహెచ్‌కి తరలించారు. ఎస్పీ టీపీ విఠలేశ్వర్ ఘటనా ప్రాంతాన్ని పరిశీలించారు. తీవ్రంగా గాయపడిన కోనంకి సర్పంచ్ భర్త జొన్నలగడ్డ గురవయ్య, వైసిపి నాయకుడు చెరుకూరి అనిల్ సోదరుడు చెరుకూరి శేషగిరిరావును వైసిపి అభ్యర్థి యడం బాలాజీ పరామర్శించారు.

ఓటేసిన నేతలు

కరణం బలరామకృష్ణమూర్తి

జెడి శీలం (కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి)

కరణం వెంకటేష్(చీరాల వైసిపి)

జి అంజిబాబు (కాంగ్రెస్, బాపట్ల)

ప్రజాశక్తి యంత్రాంగం

ఎన్నికల సమరం ముగిసింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటు వేసి కార్యకర్తలు, ఓటర్లను ఉత్సాహ పర్చారు. ఇసుక దర్శిలో పర్చూరు టిడిపి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు తన తనయుడితో కలిసి ఓటేశారు. రేపల్లె వైసిపి అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ తన స్వగ్రామంలో ఓటు హక్కు వినియోగించు కున్నారు. బాపట్ల పార్లమెంటు అభ్యర్థి జెడి శీలం, సీనియర్ నేత కరణం బలరామకృష్ణమూర్తి, కరణం వెంకటేష్ చీరాల మండలం రామకృష్ణాపురంలో ఓటు వేశారు. బాపట్ల వైసిపి అభ్యర్థి కోన రఘుపతి కుటుంబ సమేతంగా ఓటు వేశారు. చీరాల, బాపట్ల టిడిపి అభ్యర్థి ఎంఎం కొండయ్య, వేగేశన నరేంద్రవర్మ, బాపట్ల కాంగ్రెస్ అభ్యర్థి గంట అంజిబాబు, ఎంఎల్‌సి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మాజీ ఎంఎల్‌సి అన్నం సతీష్‌ప్రభాకర్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

92ఏళ్ల ఉమ్మారెడ్డి

డాక్టర్ ఈ గణేష్ (వైసిపి రేపల్లె)

నరేంద్రవర్మ (టిడిపి, బాపట్ల)



కొండయ్య (టిడిపి, చీరాల)

ఓటు వేసిన మాజీ ఎంఎల్‌సి అన్నం సతీష్‌ప్రభాకర్

ఓటేసిన పర్చూరు టిడిపి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు

ఓటేసిన బాపట్ల వైసిపి అభ్యర్థి కోన రఘుపతి కుటుంబ సభ్యులు

ప్రశాంతంగా పోలింగ్

ప్రజాశక్తి - బాపట్ల

నియోజకవర్గంలో ప్రముఖులు, అధికారులు, వివిధ పార్టీల అభ్యర్థులు సోమవారం వారి పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కు సోమవారం వినియోగించు కున్నారు. పురపాలక ఉన్నత పాఠశాల్లో కలెక్టర్ పి రంజిత్ భాష, ఆర్ట్స్ కళాశాల పోలింగ్ కేంద్రంలో ఎస్పీ వకుల్ జిందాల్, విజయలక్ష్మిపురం పోలింగ్ కేంద్రంలో శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. 100 మీటర్లలోపు ఎక్కడ ఎవరికి అనుమతి ఇవ్వలేదు. ట్రైని ఐపీఎస్ అధికారులు అభిజీత్ తులషీరా పాటిల్, ప్రభాత్ లింబు. రిషబ్ హన్స్ వివిధ పోలింగు బూతులను పరిశీలించారు. స్వల్ప సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. ఎస్పీ వకుల్ జిందాల్ ఆధ్వర్యంలో సీఐ యు శ్రీనివాసులు తమ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు

జనసేన, వైసిపి శ్రేణుల మధ్య దాడి

ప్రజాశక్తి - వేమూరు

వేమూరు, కొల్లూరు మండలాల్లో ఎన్నికల సందర్భంగా టిడిపి, జనసేన, వైసీపీ వర్గీల మధ్య దాడులు జరిగాయి. మండలంలోని చావలి గ్రామంలో జనసేన కు చెందిన పలువురు నాయకులు, కార్య కర్తలు అదే గ్రామానికి చెందిన వైసిపి దళిత నాయకుడు చావలి రవిపై దాడి చేశారు. అతని తలకు బలమైన గాయమైంది. గాయ డ్డ రవి మంత్రి నాగర్జునకు అత్యంత సన్నిహితుడుగా ఉండేవాడు. ఓట్ల వ్యవహారంలో ఇరు పార్టీల మధ్య జరిగిన వివాదంలో అడ్డు వెళ్లిన రవికి గాయాలైనట్లు అతని సన్నిహిత వర్గాలు పేర్కొన్నాయి. రవికి వేమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. కొల్లూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ వద్ద పోలింగ్ సరళిని పరిశీలించేందుకు వచ్చిన వైసీపీ అభ్యర్థి వరికూట అశోక్ బాబు, టిడిపి వర్కింగ్ మధ్య తీవ్రవాగ్వివాదం నెలకొంది. పాఠశాల ఎదురుగా ఉన్న పెట్రోల్ బంకులో టిడిపి వర్గీయులు గుముకూడి ఉన్నారు. వీరిని చూసిన అశోక్ బాబు వేలు చూపిస్తూ పెట్రోల్ బంకులో ఎవరు ఉండటానికి వీలులేదని, దీనిని తక్షణమే మూసివేసి ఖాళీ చేయాలని పోలీసులను కోరారు. దీంతో పెట్రోల్ బంకుకు నీకు సంబంధం ఏంటి? నువ్వు వచ్చిన పని నువ్వు చూసుకుని వెళ్లడంటూ టిడిపి నాయకులు తనతో వాదనకు దిగారు. దీంతో టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సంఘటన సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో అశోక్ బాబు చెందిన కారుపై టిడిపి కార్యకర్తలు దాడి చేయగా కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. వైసిపి అభ్యర్థికి ఓటమి భయంతోనే టీడీపీ కార్యకర్తలను చూసి ఓర్చుకోలేక తమపై విరుచుకు పడ్డారని టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆరోపించారు.

దాడిలో అద్దాలు పగిలిన అశోక్ బాబు కారు

పంగులూరులో పోలింగ్ ప్రశాంతం

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. చిన్న చిన్న సంఘటనలు మినహా ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయని అధికారులు తెలిపారు. 49 పోలింగ్ కేంద్రాల్లో 39,020 మంది ఓటర్లు ఉండగా సాయంత్రం 6గంటలకు 80శాతం ఓట్లు పోలైనట్లు తెలిపారు. ఉదయం ఆరు గంటలకి ప్రారంభం కాగా పంగులూరులోని 225, 226 కేంద్రాల్లోని ఆరికట్ల వారిపాలెంలో ఒక పోలింగ్ కేంద్రంలో ఈవీఎంలు మొరాయించి 50నిమిషాలు పనిచేయలేదు. కొప్పెరపాడు, జాగర్లమూడివారి పాలెం, ముప్పవరం, పంగులూరు, కొండ మంజులూరు గ్రామాల్లో రెండు పార్టీల మధ్య చిన్న చిన్న వివాదాలు జరిగి కొద్దిపాటి తోపులాటలు జరిగాయి. పోలీసుల జోక్యంతో వివాదం సద్దుమణిగింది.

ఆరికట్ల వారిపాలెంలో బారులు తీరిన ఓటర్లు

అద్దేపల్లి పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అద్దేపల్లి ఉర్దూ పాఠశాల్లో ఏర్పాటు చేసిన 223వ పోలింగ్ బూత్ వద్ద ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన ఆటోలో వచ్చిన ఓటర్ల విషయంలో ఇరు పార్టీల మధ్య వాగ్వాద నెలకొంది. టిడిపి నాయకులు ఏర్పాటు చేసుకున్న ఆటోలో వృద్ధులను ఓటు వేసేందుకు తీసుకురాగా ఆటోలో దిగిన వృద్ధురాలిని వైసిపి కార్యకర్తలు లోపలికి తీసుకువెళ్లి ఓటు వేసేందుకు ప్రయత్నించడతో వివాదం మొదలైంది. టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తన అనుచరులతో కలిసి అక్కడ చేరుకోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఐలవరం ఉన్నత పాఠశాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లను తీసుకుని పదేపదే లోపలికి వచ్చి వెళుతున్న ఇరు పార్టీ వ్యక్తుల మధ్య వివాదం నెలకొనడంతో కొంతసేపు గందరగోళం నెలకొంది.

అద్దేపల్లిలో టిడిపి, వైసిపి వర్గీల మధ్య ఘర్షణ

విలేకరిపై టిడిపి కార్యకర్త దాడి

ప్రజాశక్తి - భట్టిప్రోలు : స్థానిక అద్దేపల్లి పోలింగ్ బూత్ వద్ద జరుగుతున్న ఓట్ల సరళిని, బారులు తీరిన ఓటర్లను ఫోటోలు తీస్తున్న కె టివి న్యూస్ ఛానల్ విలేకరి దాసరి కిరణ్‌పై అదే గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త తలకొల కార్తీక్ కత్తితో దాడి చేశాడు. గతంలో వీరు ఇరువురి మధ్య నెలకొన్న పాత వివాదాల కారణంగా ఎన్నికల సందర్భంగా దాడికి పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. దాడిలో చేతికి తీవ్ర గాయమైంది. చికిత్స నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సార్వత్రిక సమరం

ఓటు వేసిన ప్రముఖులు

సార్వత్రిక ఎన్నికల్లో పలువురు ప్రముఖులు ఓటు వేశారు. కొందరు తమకుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు.

ప్రజాశక్తి-దర్శి

దర్శి నియోజకవర్గం చదురుమదురు ఘటనలు మినహా సార్వత్రిక ఎన్నికల ప్రశాంతం ముగిశాయి. సాయంత్రం 5:00 సమయానికి 78 శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి లోకేశ్వరరావు తెలిపారు. దర్శి ఎన్ఎపి కార్యాలయంలోని 117వ నంబరు పోలింగ్ కేంద్రంలో వైసిపి దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్తు చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి నందిని తమ ఓటును వినియోగించుకున్నారు. అనంతరం బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పలు కేంద్రాలను సందర్శించి ఓటి సరళిని పరిశీలించారు. టిడిపి దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కూడా పలు గ్రామాలలో పర్యటించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

వెలిగండ్ల: మండలంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతగా ముగిశాయి. మొగలూరు , తమ్మనేనిపల్లి పోలింగ్ కేంద్రాల్లో కొద్ది సేపు ఇవిఎంలు మొరాయించటంతో ఓటర్లు అసహనానికి గురయ్యారు. సాయంత్రం 6:00 సమయానికి 73.53 శాతం పోలింగ్ నమోదయింది. గుడిపాటి పల్లి గ్రామంలో ఆరు గంటల వరకూ ఓటర్లు ఓటు వేసేందుకు

కుటుంబ సభ్యులలో కలిసి ఓటు వేసిన ఎమ్మెల్యే బాలినేని

సమయంలో ఇరుగ్రూపుల మధ్య చిన్నపాటి గొడవలు చోటు చేసుకున్నాయి.

నాగులుప్పలపాడు : మండలంలో 80.05 శాతం పోలింగ్ నమోదైంది.తొలుత పోలింగ్ మందకొడిగా సాగింది. కొన్నిచోట్ల ఇవిఎంలు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. మధ్యాహ్నం ఒంటిగంట వరకూ 25 శాతం పోలింగ్ మాత్రమే నమోదైంది. అనంతరం పోలింగ్ ఊపు అందుకుంది కొన్నిచోట్ల రాత్రి 8గంటల వరకు పోలింగ్ కొనసాగింది. మండల పరిధిలోని మాచవరం, ,నిడమానూరు గ్రామాల్లో వృద్ధులను ఓటేవేసేందుకు తీసుకువెళ్ళే క్రమంలో ఇరు పార్టీల మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకుంది రాపర్లలో రిలీవ్ ఏజంట్ల విషయంలో ఇరుపార్టీల మధ్య స్వల్ప వివాదం చోటు చేసుకుంది.

వెలిగండ్ల : వైసిపి కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ తన స్వగ్రామమైన మండల పరిధిలోని నర్సామాంబపురం పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించు ుకున్నాడు.

కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే దామచర్ల

ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి తన కుమార్తె ఊహ శ్రీ తో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి దేవరపల్లి సుబ్బారెడ్డి నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. కాంగ్రెస్ అభ్యర్థి సుబ్బారెడ్డి వెంట సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి కేశవరావు ఉన్నారు. సాయంత్రం 6 గంటలకు 74.19 శాతం పోలింగ్ నమోదు నమోదైంది.

పిసిపల్లి : మండలంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ ఇరుపార్టీలకు చెందిన వలస వెళ్ళి ఓటర్లను ఓటింగ్‌కు రప్పించారు.

కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన ఎంపీ మాగుంట

కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

క్యూలైన్‌లో ఉన్నారు.

గిద్దలూరు : గిద్దలూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల పోలింగ్ కేంద్రంలో టిడిపి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదే పోలింగ్ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకరు పిడతల రంగారెడ్డి మనుమడు పిడతల అభిషేక్‌రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాచర్ల మండలం చినగానిపల్లిలో కాంగ్రెస్ పార్టీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల పెద్ద రంగస్వామి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

శింగరాయకొండ : శింగరాయకొండ గ్రామపంచాయతీలో బాలుర హైస్కూల్‌లోని ఓటేసేందుకు ఓ మహిళను అంబులెన్స్‌లో పోలింగ్ కేంద్రం వద్దకు తీసుకొచ్చారు. స్ట్రక్చర్‌పై వెళ్లి ఆమె ఓటు వేసింది. మరో మహిళ పోలీసుల సహకారంతో వీల్ చైర్‌పై వెళ్లి ఓటు వేసింది. పలువురు మహిళలు పసిబిడ్డలతో వచ్చి ఓట్లు వేశారు.

చీమకుర్తి : మండలంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 26 నంబరు పోలింగ్ కేంద్రంలో టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి బిఎన్ విజయకుమార్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండల పరిధిలోని బండ్లమూడి,కె.అగ్రహారం, బూసరపల్లి గ్రామాల్లో పోలింగ్

సిఎస్ పురంరూరల్ : సార్వత్రిక ఎన్నికలు ప్రశాతంగా ముగిశాయి. 17, 399 మంది పురుషులు, 16,8509 మంది మహిళలు కలిపి మొత్తం 34259 మంది ఓటర్లు గానేఊ 43 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించారు. వైసిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు తన కుటుంబ సభ్యులతో కలిసి మండల పరిధిలోని శీలంవారి పల్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు. టిడిపి కనిగిని నియోజక వర్గ అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కంభంపాడు, పెదరాజుపాలెం, కోవిలంపాడు, సిఎస్‌పురం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు.

యర్రగొండపాలెం : వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ యర్రగొండపాలెంలోని 22వ నంబరు పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు 20వ నంబరు పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కనిగిరి : కనిగిరి నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. కొన్ని చోట్ల ఇవిఎంలు మోరాయించాయి. వాటి స్థానంలో కొత్త ఇవిఎంలు పెట్టి పోలింగ్ నిర్వహించారు. సాయంత్రం 6 గంటల వరకూ ఓటర్లు ఓట్లు వేసేందుకు క్యూలో ఉన్నారు. కనిగిరి పట్టణంలోని 136 పోలింగ్ కేంద్రంలో టిడిపి అభ్యర్థి డాక్టర్

శింగరాయకొండ : టిడిపి కొండపి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తమ స్వగ్రామమైన టంగుటూరు మండలం తూర్పునాయుడు పాలెంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి దామచర్ల సత్య, టిడిపి సీనియర్ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావు తూర్పు నాయుడుపాలెం పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు టంగుటూరు, పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య ఉలవపాడులో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గుండపునేని అచ్యుత్ కుమార్ కొండపి మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నాడు.

దొనకొండ : మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 47 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వమించారు. కొన్ని చోట్ల ఇవిఎంలు మొరాయించటంతో గంట ఆలశ్యంగా పోలింగ్ ప్రారంభమైంది. ఇండ్లచెరువు, కొచ్చెర్లకోట, చందవరం గ్రామాల్లో ఇవిఎంలు సక్రమంగా పనిచేయక పోవటంతో పొలింగ్ నత్తనడకన సాగింది. దీంతో ఓటర్లు క్యూలైన్‌లో నిలబడలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎస్ఐ సంపత్ కుమార్ ఆధ్యంలో పోలింగ్ పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

ఓటు వేసిన టిడిపి కొండపి అభ్యర్థి స్వామి

ఓటు వేసిన టిడిపి ఎస్ఎన్‌పాడు అభ్యర్థి విజయకుమార్

ఓటు వేసిన వైసిపి కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ

ఓటు వేసిన వైసిపి గిద్దలూరు అభ్యర్థి నాగార్జున రెడ్డి

ఓటు వేసిన టిడిపి గిద్దలూరు అభ్యర్థి అశోక్‌రెడ్డి

ఓటు వేసిన టిడిపి కనిగిరి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

తాటిపర్తి చంద్రశేఖర్

గూడూరి ఎరిక్షన్‌బాబు

అన్నా వెంకట రాంబాబు

కందుల నారాయణరెడ్డి

దామచర్ల సత్యనారాయణ

పగడాల పెద్ద రంగస్వామి

పోలింగ్ కేంద్రాల్లో పరిశీలిస్తున్నకాంగ్రెస్‌పార్టీ కనిగిరి అభ్యర్థి

ఉదయం నుంచే ఓటర్ల బారులు

- ఉత్సాహంగా తరలివచ్చిన మహిళలు, యువత
- అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు..
- కుటుంబ సమేతంగా వచ్చి ఓటేసిన అభ్యర్థులు
- ఈవీఎంలలో నిక్షిప్తమైన ప్రజా తీర్పు..
- 4న ఓట్ల లెక్కింపు.. తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

మార్కాపురం బాలికల ఉన్నత పాఠశాలలో బారులు తీరిన ఓటర్లు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ప్రజా చైతన్యం వెల్లివిరిసింది. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం సాయంత్రం 6 గంటల సమయానికి 75 శాతం పోలింగ్ నమోదైంది. గడువు ముగిసే సమయానికి ఇంకా లైన్లలో ఉండడంతో కొన్నిచోట్ల ఓటింగ్ రాత్రి 11 గంటల దాకా పోలింగ్ సాగింది.

మార్కాపురం నియోజకవర్గ పరిధిలోని మార్కాపురం పట్టణం, మండలం, తర్లుపాడు, పొదిలి, కొనకనమిట్ల మండలాల్లో పోలింగ్ బాగానే నమోదయింది. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. మహిళలు, వృద్ధులతో పాటు యువ ఓటర్లు ఉత్సాహంగా కదిలొచ్చారు. నియోజకవర్గం పరిధిలోని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఓటేశారు. గెలుపు తమదేనని ఓటేసిన అనంతరం ధీమా వ్యక్తం చేశారు. అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు చోటు చేసుకోగా పోలీసులు రంగంలోకి దిగి అల్లరి మూకలను చెదరగొట్టారు.

ఈవీఎంలలో ప్రజా తీర్పు నిక్షిప్తం

ప్రజా తీర్పు ఈవీఎంలలో నిక్షిప్తమైంది. వచ్చే నెల 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఆరోజు అభ్యర్థుల భవితవ్యం తేలిపోనుంది. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సోమవారం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసింది. యువత, వృద్ధులు, దివ్యాంగులతోపాటు కొత్తగా ఓటుహక్కును నమోదు చేసుకున్న వారు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపారు. పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ ప్రాంతాలవారు ఓటేసేందుకు ముందుండడం విశేషం. ఇతర ప్రాంతాల్లో నివాసం ఉండే వారు సైతం స్వగ్రామానికి చేరుకుని వారి ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా, ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు బారులు తీరారు. వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం అధికారులు వీల్‌చైర్లు, వాహనాలు తదితర సదుపాయాలు కల్పించారు. మహిళలు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా బూత్‌లను ఏర్పాటు చేశారు. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ ఓటుహక్కును వినియోగించుకుకొని స్ఫూర్తి చాటారు. కొన్ని కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరగా.. ఓటు వేసేందుకు గంటల కొద్దీ సమయం పట్టింది. సాయంత్రం ఐదు గంటల వరకు క్యూలో ఉన్న ప్రతిఒక్కరికీ అధికారులు ఓటు వేసేందుకు అనుమతిచ్చారు. మార్కాపురం ఉప కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల అధికారి రాహుల్ మీనా పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మార్కాపురం డిఎస్పి పి బాలసుందర్రావు నేతృత్వంలో మార్కాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు, పట్టణ గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐలు షేక్ అబ్దుల్ రెహమాన్, ఎం. వెంకటేశ్వర్ నాయక్ కేంద్ర బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు, పోలీసులు ప్రజలు, రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఊపిరి పీల్చుకున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో.. కనీస సౌకర్యాలు కరువు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలో పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. ఎన్నికల సంఘం ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక వీల్‌చైర్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. అయినప్పటికీ అధికారులు ఆ ఏర్పాట్లు చేయకపోవడంతో వికలాంగులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సోమవారం జరిగిన ఎన్నికల సందర్భంగా మండలంలోని ఏ పోలింగ్ బూత్‌లోనూ వీల్‌చైర్ కనిపించలేదు. దీంతో వృద్ధులను, వికలాంగులను ఇద్దరు ముగ్గురు పట్టుకొని ఎత్తుకొని తీసుకువచ్చి ఓట్లు వేయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు కనీస సౌకర్యాలు లేవని తెలియడంతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మనసులో దృఢంగా ఉన్న వికలాంగులు, వృద్ధులు సైతం ఇబ్బంది ఎందుకులే అంటూ ఓటు వేయడమే మానుకున్నారు. కాగా కొందరు వృద్ధులు సైతం తమ బిడ్డల భవిష్యత్తు కోసం ఇబ్బంది పడైనా ఓటు

వీల్ చైర్‌పై వృద్ధురాలిని తీసుకొస్తున్న దృశ్యం

వికలాంగుడిని తీసుకొస్తున్న దృశ్యం

వేయాల్సిందేనంటూ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మరికొందరు నడవలేని నిస్సహాయ స్థితిలో ఉన్నా పలువురి సహాయంతో ఓటు హక్కు వినియోగించుకోవడం కనిపించింది. ఏది ఏమైనా యువత కంటే ఎక్కువగా వృద్ధులు, మహిళలు, వికలాంగులే ఎక్కువ మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు కనిపిస్తోంది.

చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గంలో సోమవారం ఎన్నికలు చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా జరిగాయి. నియోజకవర్గ పరిధిలోని యర్రగొండపాలెం మండలం నరసాయిపాలెంలో కొద్దిసేపు ఇరువర్గాల మధ్య మాటలు పెరిగి పోలింగ్ నిలిచిపోయింది. యర్రగొండపాలెంలోని 33వ పోలింగ్ బూత్, 21వ బూత్, వీరభద్రాపురంలోని 6వ బూత్, పుల్లలచెరువు మండలం నాయుడుపాలెంలో 78వ బూత్, చాపలమడుగులో 80వ బూత్, ఆర్ ఉమ్మడివరంలో 62వ బూత్, త్రిపురాంతకం మండలంలోని రాజుపాలెంలో 135వ బూత్, శ్రీనివాస్ నగర్‌లో ఉన్న 153వ బూత్‌లలో ఈవీఎంలు మొరాయించాయి. దీంతో గంట నుంచి రెండు గంటల దాకా ఎన్నికల ప్రక్రియ నిలిచింది. తర్వాత తిరిగి ఈవీఎంలు పని చేశాయి. పుల్లలచెరువు మండలంలోని

బారులు తీరిన ఓటర్లు

శతకోడు, ముటుకుల, నరజాముల తండా, యర్రగొండపాలెం మండలంలోని వీరభద్రాపురం, నరసాయిపాలెం గ్రామాలలో చెదురుమదురు ఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్‌కు ప్రజలు ఆరు గంటలు నుంచే బారులు తీరారు. పోలింగ్ ఏడు గంటలకు ప్రారంభమైంది. ఉదయం బారులు తీరిన ప్రజలు మధ్యాహ్నం ఎండవేడికి బూత్‌ల వద్ద అంతగా కనిపించలేదు. సాయంత్రం 3 గంటలు తర్వాత మళ్లీ ప్రజలు బారులుతీరి కనిపిపించారు. ఓటు వేయించేందుకు వృద్ధులను సైతం యువకులు మోసుకుంటూ తీసుకొచ్చారు. దివ్యాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,07,214 మంది కాగా ఉదయం తొమ్మిది గంటలకు 8.52 శాతం ఓట్లు పోలయ్యాయి. 11 గంటలకు 21.55 శాతం, మధ్యాహ్నం ఒంటి గంటకు 36.83 శాతం, మూడు గంటలకు 49.03 శాతం, సాయంత్రం ఐదు గంటలకు 67.52 శాతం, ఆరు గంటలకు 72.79 శాతం పోలయ్యాయి. కాగా ఇంకా పలు గ్రామాల్లో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు క్యూ లైన్‌లలో ఉండడంతో రాత్రి తొమ్మిది నుంచి పది గంటలు వరకు పోలింగ్ జరగనుంది.

పోలింగ్ కేంద్రానికి వృద్ధురాలిని మోసుకొస్తున్న సహాయకులు

దోర్నాల మండలంలో స్వల్ప ఉద్రిక్తతలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండలంలో సోమవారం చెదురుమదురు ఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని ఐనముక్కల గ్రామంలోని 201వ పోలింగ్ బూత్, చిలకచర్ల, చిన్నారుట్ల గ్రామాల్లో కొద్దిసేపు వైసీపీ, టిడిపి నాయకుల మధ్య స్వల్ప ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. సకాలంలో పోలీసులు జోక్యం చేసుకోవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు లేకపోవడంతో వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడ్డారు. వృద్ధులను మోసుకొచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా వారి సహాయకారులు కృషి చేశారు. పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల్లో ఇంకా ఓటర్లు క్యూలైన్‌లలో ఉండడంతో రాత్రి తొమ్మిది గంటల వరకు పోలింగ్ జరిగింది.

రాత్రి దాకా పోలింగ్

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు మండలం రాజుపాలెం 252 పోలింగ్ బూత్‌లో సోమవారం రాత్రి 8 గంటల సమయంలో కూడా పోలింగ్ కొనసాగుతోంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంది. ఒక్క కొమరోలు ప్రభుత్వ కళాశాల పోలింగ్ బూత్‌లో ఇరువర్గాల వాగ్వాదం మినహా ప్రశాంతంగా సాగింది. మండలంలోని ఇడమకల్లు, ముక్తాపురం, రాజుపాలెం ఎలక్షన్ బూత్‌లను టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి, వైసీపీ నాయకులు కామూరి రమణారెడ్డి సందర్శించి ఎలక్షన్ ప్రశాంతంగా జరిగినందుకు సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

88.17 శాతం ఓటింగ్

ప్రజాశక్తి-అర్ధవీడు

మండలంలో సోమవారం జరిగిన అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి మొత్తం 25,029 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరిలో పురుషులు 12,521 మంది, స్త్రీలు 12,506, ట్రాంజెండర్స్ ఇద్దరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా 88.17 శాతం ఓట్లు నమోదైనట్టు మండల తహశీల్దారు తెలిపారు.

కొనసాగిన పోలింగ్

ప్రజాశక్తి-మర్రిపూడి

మండల కేంద్రమైన మర్రిపూడి 21వ పోలింగ్ కేంద్రంలో 900 ఓట్లుకు గాను సాయంత్రం 6 గంటల సమయానికి 600 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇక అర్ధగంట మాత్రమే సమయం ఉన్నప్పటికీ 200 మందికి పైగా లైన్లో నిలబడ్డారు. అనుకోకుండా పడిన వర్షం కారణంగా ఓటర్లు అసౌకర్యానికి గురయ్యారు. పోలింగ్ కేంద్రాలలో ఓటు కోసం ఎదురు చూస్తూ నిలబడిఉన్నారు.

సంతనూతలపాడులో పోలింగ్ ప్రశాంతం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. రెండు గ్రామాల్లో స్వల్ప ఘర్షణలు మినహా మిగతా చోట్ల పోలింగ్ ప్రశాంతంగా సాగింది. మండల కేంద్రమైన సంతనూతలపాడులోని హైస్కూల్ వద్ద పోలింగ్ కేంద్రం వద్ద వైసిపి టిడిపిల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొని ఇరు పార్టీల మధ్య తోపులాట జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్‌ఐ దేవకుమార్ వచ్చి ఇరుపార్టీల వారిని చెదరగొట్టారు. అలాగే మంగమూరు అంబేద్కర్ నగర్ వద్ద పోలింగ్ స్టేషన్లో చెరువు కట్ట వద్ద ఉన్న పోలీస్ స్టేషన్లో ఏజెంట్ల మధ్య చిన్నపాటి ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఎం వేములపాడులో ఈవీఎంలు మొరాయించడంతో మండల తహశీల్దారు షేక్ మీరావలి వెళ్లి కొత్త ఈవీఎంలను ఏర్పాటు చేసి పోలింగ్ పునరుద్ధరింపజేశారు.

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

ప్రజాశక్తి - రేపల్లె

ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. ఉదయం మందకొడిగా మొదలైన పోలింగ్ 9 గంటలకు ఊపందుకుంది. వృద్ధులు, వికలాంగులు 263పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొదటి సారి ఓటు హక్కు పొందిన యువకులు వరుసలో నిలబడి ఓట్లు వేశారు. సాయంత్రం 6గంటలకు 74.14 శాతం పోలింగ్ నమోదైంది. పురుషులు 81035, మహిళలు 87431, థర్డ్ జెండర్స్ 3 ఓట్లు పోలయ్యాయి.

యర్రంవారిపాలెంలో ఘర్షణ

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలోని యర్రంవారిపాలెంలో ఎన్నికల సందర్భంగా గత 15, 20ఏళ్ల నుంచి గ్రామంలో లేకుండా కర్ణాటక, నెల్లూరు ప్రాంతాల్లో నివసిస్తున్న కోటిరెడ్డి, సుబ్బారెడ్డి ప్రతిపక్ష పార్టీ ఏజెంట్లుగా ఉన్నారు. అయితే స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఓటు వేయడానికి వచ్చే ఓటర్లను మహిళలను పలు విధాలుగా ఇబ్బంది పెడుతూ వారిపై వివిధ రకాలుగా అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తుండడంతో గ్రామంలో ఉన్న వైసీపీ నాయకులు ఎర్రం లక్ష్మారెడ్డి, వెంకటరెడ్డి, సుబ్బారెడ్డి ప్రశ్నించడంతో ఘర్షణ ప్రారంభమైంది. దీంతో రెండు వర్గాల మధ్య ఘర్షణ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒకరిపై ఒకరు దాడి చేసుకొనే పరిస్థితి వచ్చింది. అయితే ఈ ఘర్షణలో కోటిరెడ్డి సుబ్బారెడ్డి స్థానికంగా ఉన్న ముగ్గురు వైసీపీ నాయకుల మీద పడి కొరికి గాయపర్చినట్లు తెలిసింది. గాయపడిన ముగ్గురిని ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో చికిత్స చేసి 108లో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దీనిపై స్థానిక వైసీపీ నాయకులు అధికారులకు ఫిర్యాదు చేశారు.

85శాతం పోలింగ్

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలో ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. కొన్ని పోలింగ్ బూతుల్లో ఓట్లు వేయికి పైగా ఉండడంతో రాత్రి 8 గంటల వరకు ఓటింగ్ జరిగింది. వైసిపి అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్ తన స్వగ్రామం గుల్లపల్లి 235వ బూతులో ఓటు వేశారు. పలు గ్రామాల్లో టిడిపి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్, వైసిపి అభ్యర్థి డాక్టర్ గణేష్, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు పర్యటించి పోలింగ్ సరళి పరిశీలించారు. చెరుకుపల్లిలో ఉదయం ఈవీయంలు మొరాయించగా పోలింగ్ గంటకుపైగా ఆలస్యంగా ప్రారంభమైంది. మండలంలో 85శాతం పైగా ఓటింగ్ నమోదైనట్లుగా అధికారులు తెలిపారు.

రాత్రి వరకు కొనసాగిన పోలింగ్

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలో 28 పోలింగ్ బూతులు ఉన్నాయి. 21525 ఓటర్లు ఉన్నారు. సాయంత్రం 7.30 గంటల వరకు 72శాతం పోలింగ్ నమోదైనట్లు తహశీల్దారు నాగరాజు తెలిపారు. ఇంకా నాలగు గ్రామాల్లో 6గంటలు దాటిన తరువాత కూడా వరుసలో ఓటర్లు ఉన్నారు. ఓటర్లు ఉదయం 7.00 గంటల నుండే వరుసలో ఉన్నారు. వృద్దులు, వికలాంగులు కూడా పెద్ద సంఖ్యలో ఓట్లు వేశారు. కొద్ది సేపు ప్రారంభంలో మూడు గ్రామాల్లో సాంకేతిక కారణాలు వల్ల ఇవిఎంలు పనిచేయక పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. ఎస్ఐ జివి చౌదరి ఆధ్వర్యంలో పోలీసులు భాదోబస్తు నిర్వహించారు.

వెల్లలచెరువులో ఉద్రిక్తత

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని వెల్లలచెరువులో ఎన్నికల నేపథ్యంలో తీవ్ర ఉద్రిక్తలు నెలకొన్నాయి. స్థానిక హైస్కూల్లోని 5వ బూతులో వైసీపీ ఏజెంట్లుగా ఉన్న గోపిరెడ్డి నాగిరెడ్డి, ఎర్రంరెడ్డి చంద్రాపై టిడిపి కార్యకర్తలు దాడి చేశారు. ఈ దాడిలో నాగిరెడ్డికి చెయ్యి, చంద్రా కాలు విరిగింది. దీంతో వైసిపి వర్గీయులు పోలింగ్ బూత్ వద్ద ధర్నాకు దిగారు. సమాచారం అందుకున్న వైసీపీ అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి, ఆయన సోదరుడు కైపు మహేష్‌రెడ్డి పోలింగ్ బూత్ వద్దకు చేరుకుని పరిశీలించారు. రెచ్చిపోయిన టిడిపి కార్యకర్తలు మహేష్‌రెడ్డి కారుపై రాళ్లు విసరడంతో కారు అద్దాలు పగిలాయి. మిన్నేకల్లు ఎస్సీ కాలనీలో పోలింగ్ బూత్ వద్ద వైసీపీ నాయకుడు కంభంపాటి కోటేశ్వరావుపై టిడిపి వర్గీయులు కర్రలతో దాడి చేయగా కోటేశ్వరావుకు తల పగిలి తీవ్రగాయాలయ్యాయి. దీంతో మిన్నేకల్లు గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

గవినివారిపాలెంలో హై టెన్షన్

- టిడిపి అభ్యర్థి కొండయ్యపై దాడి
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎఎస్పీ సత్యనారాయణ

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని గవినివారిపాలెంలో టిడిపి, వైసీపీ నేతల మధ్య ఉద్రిక్తత చోటు చేసుకుంది. గ్రామంలో హై టెన్షన్ నెలకొంది. గ్రామాన్ని సమస్యాత్మక గ్రామంగా పోలీసులు గుర్తించారు. పోలింగ్ సరళి తెలుసుకొనేందుకు టిడిపి అభ్యర్థి మాలకొండయ్య తనయుడు మహేంద్రనాథ్ గ్రామానికి వెళ్లారు. అక్కడే ఉన్న వైసిపి నేతలు కవ్వింపు చర్యలకు దిగారు. దీంతో కొద్దిసేపు వైసిపి, టిడిపి నేతల మధ్య మాటల పర్వం కొనసాగింది. కొద్దిసేపటి తర్వాత మహేంద్ర నాథ్ అక్కడ నుంచి అనుచరులతో వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న టిడిపి అభ్యర్థి ఎంఎం కొండయ్య తన అనుచరులతో గ్రామానికి చేరుకున్నారు. ఓ పోలింగ్ బూత్ పరిశీలించి మరో పోలింగ్ బూత్‌కు వెళ్లే సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న వైసీపీ కార్యకర్తలు ఒక్కసారిగా రాళ్లు, కర్రలు విసిరారు. వెంటనే పరిస్థితి గమనించిన కొండయ్య అనుచరులు ఆయనను కారులో కూర్చొబెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. దీంతో టిడిపి, వైసిపి నేతల మధ్య కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. కొందరు కారుపై రాళ్లతో దాడికి తెగబడ్డారు. విషయం తెలుసుకున్న డిఎస్పీ బేతపూడి ప్రసాద్, రూరల్ సిఐ నిమ్మగడ్డ సత్యనారాయణ, పోలీసు బలగాలతో సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. ఈ సందర్భంగా టిడిపి అభ్యర్థి ఎంఎం

దాడి ఘటనపై డిఎస్పిని నిలదీస్తున్న కొండయ్య

కొండయ్య మీడియాతో మాట్లాడారు. మాజీ ఎంపీపీ గవిని శ్రీనివాసరావు మరికొంత మంది కలసి ప్రజలను భయ భ్రాంతులను చేసి వైసీపీకి బలవంతంగా ఓట్లు వేయిస్తూ అక్కడే ఉన్న టీడీపీ ఎజెంట్లు, కార్యకర్తలపై దాడులు చేయడం దుర్మార్గమని అన్నారు.

కొండయ్యకు చంద్రబాబు పరామర్శ

టిడిపి అభ్యర్థి ఎంఎం కొండయ్యపై దాడి విషయం తెలుసుకున్న చంద్రబాబు వెంటనే స్పందించారు. నేరుగా ఫోన్ చేసి మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. తాము అధికారంలోకి వస్తున్నామని చెప్పారు.ఓట్లు వేయించేందుకు ధైర్యంగా ముందుకు వెళ్లాలని అన్నారు. దాడులకు పాల్పడిన వారిని విడిచిపెట్టమని, చట్ట పరమైన చర్యలు ఉంటాయని అన్నారు.

బాపట్లలో బారులు తీరిన ఓటర్లు

- నాయుడు స్కూల్లో 4వేల ఓటర్లు
- ఆజాద్ ప్రాథమిక పాఠశాల్లో ఓటర్ల నిరసన

ప్రజాశక్తి - బాపట్ల

మండుటెండలో గంటల తరబడి వేచి ఉన్న ఓటర్లు ఎండవేడికి ఓటర్లు అల్లాడిపోయారు. పట్టణంలో పోలింగ్ కేంద్రాల వద్ద నీడ కల్పించేందుకు టెంట్లు వేయలేకపోవడంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అధికారులెవరూ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వృద్ధుల సైతం ఓటు హక్కు వినియోగించు కునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఉదయం 7గంటల నుండి బారులు తీరిన జనం ముందుకు సాగని పోలింగ్‌తో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కొన్ని ప్రాంతాల్లో ఎండలో వేచి ఉండలేక పలువురు ఓటర్లు వెనక్కి తిరిగి వెళ్లిపోయారు. ఎన్నడూ లేని రీతిలో ఈసారి ఓటర్లలో చైతన్యం పెరిగింది. పోలింగ్ సమయానికి గంట ముందే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. గంటల తరబడి వేచి ఉండి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సదుపాయాలు లేకపోవడంతో మండుటెండలో మహిళలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనేక మంది మహిళలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు ఎండలో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీసం మంచినీళ్లు కూడా అందించలేని పరిస్థితి ఉండటంతో అనేక మంది యువతులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆజాద్ పాఠశాల నుండి ఠాగూర్ విద్యాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా జనం బారులు

మండుటెండలో బారులు తీరిన ఓటర్లు

తీరారు. టౌన్ హాల్ పోలింగ్ కేంద్రం వద్ద వ్యవసాయ కళాశాల రోడ్డు వరకు జనం కిక్కిరిసిపోయారు. నాయుడు స్కూలు వద్ద ఇదే పరిస్థితి నెలకొని ఉంది. ఓటు వేయటానికి నానా తండాలు పడుతూ మహిళలు ఇబ్బందులు పడ్డారు. అత్యధిక శాతం ఓటర్లు ఒకేసారి పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించటంతో సిబ్బంది నియంత్రించలేని పరిస్థితి ఏర్పడింది. శారదాపురి కాలనీలో, జమీదారుపేటలోని ప్రాథమిక పాఠశాల్లో ఓటర్లు బారులు తీరారు. పురపాలక సంఘ ఉన్నత పాఠశాల్లో వేలాది మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం తర్వాత పోలింగ్ ప్రక్రియ కొంత పల్చబడినప్పటికీ సాయంత్రం ఐదు గంటల నుండి తిరిగి ఊపందుకుంది.

ప్రశాంతంగా జరిగిన ఎన్నికలు

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఉదయం ఏడు గంటలకే ఓటర్లు వరుసలో నిలిచారు. దేశాయిపేట పంచాయితీ జీవరక్షనగర్లో 177వ పోలింగ్ నందు మాక్‌పోల్ నిర్వహిస్తూ ఉండగా బ్యాటరీ పనిచేయక జాప్యం జరిగింది. కొత్తబ్యాటరీ తెచ్చి అరగంట తర్వాత ప్రారంభించారు. కటారిపాలెంలోని 184, 185 కేంద్రాల్లో, పందిళ్ళపల్లి 208వ కేంద్రంలో, అక్కయ్యపాలెం హైస్కూల్లో ఆలస్యంగా పోలింగ్ ప్రారంభించారు. మూడు గంటల తర్వాత వందల సంఖ్యలో ఓటర్లు బారులుతీరి ఉన్నారు. వేటపాలెం గర్ల్స్ హైస్కూల్ నందు 195 , 197 కేంద్రాల్లో రాత్రి ఏడున్నర గంటల వరకు పోలింగ్ కొనసాగుతూ ఉంది. జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ నందు 6 పోలింగ్ కేంద్రాలను నిర్వహించారు. రోడ్డు నుండి పాఠశాల ఆవరణ మొత్తం ఇసుకతో నిండి ఉండటంతో వృద్ధులు, దివ్యాంగులు వీల్ చైర్స్‌లో తీసుకెళ్లడానికి సహాయకులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. నగదు పంపిణీ అనంతరం ఓటర్లు బారులు తీరారు. అదే సమయంలో టిడిపి, వైసిపి నేతల వాహనాలు రోడ్డుపై గంటకుపైగా నిలపడంతో ట్రాఫిక్ నిలిచి పోయింది.

ఓటరు లైనులో కుప్పకూలిన వృద్ధుడు

ప్రజాశక్తి - పర్చూరు

వీరన్నపాలెంకు చెందిన గోరంట్ల సుబ్బారావు (74) ఓటు వేసేందుకు వెళ్లి క్యూ లైన్‌లో నిలబడ్డాడు. కొద్దిసేపటికి అతను క్యూ లైన్‌లోనే కుప్పకూలిపోయాడు. గమనించిన బంధువులు అతనిని ఆసుపత్రికి తరలిస్తుండగా ఎదురుగా వచ్చిన 108 అంబులెన్స్ సిబ్బంది అతనిని పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

సెల్‌ఫోన్ లైటింగులో పోలింగ్

ప్రజాశక్తి - పర్చూరు

సోమవారం సాయంత్రం గాలితో కూడిన వర్షం కురియటంతో చెట్లు కూలి విద్యుత్తు అంతరాయం కలిగింది. 4గంటల నుంచి కరెంటు లేకపోవడంతో పర్చూరులోని ఉర్దూ పాఠశాల పోలింగ్ కేంద్రంలో సెల్ ఫోన్ లైటింగులో పోలింగ్ నిర్వహించారు. ఇవిఎం బాక్సులు మీద గుర్తులు కనపడక ఓటర్లు ఇబ్బందులకు గురయ్యారు. మండలంలోని అన్నబొట్లవారిపాలెం, తదితర గ్రామాల్లో కూడా విద్యుత్తు లేకపోవడంతో ఓటర్లు ఇబ్బందులకు గురయ్యారు.

ఓటు వేసిన యుటిఎఫ్ నేత వెంకటేశ్వర్లు

ఓటు వేసిన యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం 227వ పోలింగ్ బూతులో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకునిగా ఉన్న ఆయన సుమారు గంటపైగా వరుసలో నిలబడి తన ఓటు వేశారు. ఓటర్లు ఆయనను గమనించి ముందుకు వెళ్లి ఓటు వేయాలని కోరినప్పటికీ అందరితో పాటే తాను అంటూ వరుసలో తన వంతు వచ్చే వరకు ఉండి ఓటు వేయటంతో ఆయన నిబద్ధతను ప్రజలు అభినందించారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మండలంలో అక్కడక్కడా చిన్నచిన్న గొడవలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని నక్కలపాలెంలో గొడవ సర్దు మణగటంతో ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. నాగండ్లలో వర్షం కారణంగా విద్యుత్ సరఫరా లేకపోవటం, ఒక్క సారిగా ఓటర్లు రావటంతో పోలీసులు నియంత్రించారు. దీంతో 2గంటలు ఆలస్యంగా ఓటింగ్ జరిగింది. డిఎన్‌టి కాలనీలో పోలీసులు అత్యుత్సాహం చూపి ఓటరుపై దురుసుగా ప్రవర్తించటంతో డిఎన్‌టి కాలనీ వాసులు ఒక్క సారిగా వచ్చి పోలీసులను నిలదీశారు. 54పోలింగ్ స్టేషన్ల ఉండగా పురుషులు 19712, స్త్రీలు 20732, ట్రాన్స్ జెండర్ ఒకరు 40,445 మంది ఓటు వేశారు. తహశీల్దారు ప్రమీల, ఎంపీడీఓ శ్రీదేవి, సెక్టార్ అధికారి వేణుగోపాల్ పర్యవేక్షించారు. సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ మల్లికార్జునరావు బందోబస్తు నిర్వహించారు.

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

ప్రజాశక్తి - రేపల్లె

ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు గుమికూడకుండా పోలీసులు బద్రతా చర్యలు తీసుకున్నారు. డిఎస్పి టి మురళీకృష్ణ, సిఐలు మల్లికార్జున రావు, నజీర్ బేగ్ ఆధ్వర్యంలో 900మందితో బందోబస్తు నిర్వహించారు. హైదరాబాదు, బెంగళూరు, మద్రాసు, విశాఖపట్నం నుండి రేపల్లెకు తరలివచ్చి తమ పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేశారు. మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కొద్దిసేపు కురవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అప్రమత్తమై విద్యుత్తు సిబ్బంది పునరుద్ధరించడంతో యధావిధిగా పోలింగ్ కొనసాగింది. నియోజవర్గంలో 2,22,247ఓట్లకు గాను 1,68,469 ఓట్లు పోలైనట్లు తెలిపారు. వీరిలో 81035 మంది పురుషులు, 87431 మంది మహిళలు, ముగ్గురు థర్డ్ జండర్ ఓట్లు వేసినట్లు తెలిపారు. 74.14శాతం ఓట్లు పోలైనట్లు ఆర్‌డిఓ హేలా షారోన్ తెలిపారు.

80శాతం పోలింగ్

ప్రజాశక్తి - మేదరమెట్ల

మండలంలో 80శాతం ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు. మేదరమెట్లలో 85శాతం ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును స్వతంత్రంగా వినియోగించుకున్నారు. రావి నూతల, పమిడిపాడు, కుర్రవాని పాలెం గ్రామాల్లో రాత్రి 8గంటల వరకు కొనసాగాయి. ఇవిఎంలు మొరాయించటం వల్ల పోలింగ్ ఆలస్యమైనట్లు అధికారులు తెలిపారు.

పోలింగ్ బూతుల పరిశీలన

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని క్రాప, అనంతవరం, చిలుమూరు, ఈపూరు గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి బూరుగ సుబ్బారావు పోలింగ్ బూతులను సోమవారం పరిశీలించారు. కాంగ్రెస్ అధ్యక్షులు ఏడుకొండలు, నగేష్, సిపిఎం నాయకులు బొనిగల సుబ్బారావు కూడా ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన 'అబ్జర్వర్'

అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న పలు పోలింగ్ కేంద్రాలను పోలీస్ పరిశీలకులు హసీబ్ ఉర్ రెహమాన్ సందర్శించారు. సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న ఒంగోలులోని సెయింట్ థెరిస్సా స్కూల్, సిఎస్ఆర్ శర్మ కళాశాల పోలింగ్ కేంద్రాలు, కొత్తపట్నం, ఈతముక్కలలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటు వేసే క్యూలైనులు, ఎన్నికల నిర్వహణ, బందోబస్తు ఏర్పాట్లు, పోలింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా జరిగేలా విధులు నిర్వర్తించాలని, సిబ్బంది అందరూ నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల ప్రవర్తన నియమావళి తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. 100 మీటర్ల పరిధిలో ఓటు హక్కు వినియోగించుకొనే వారు తప్ప ఇతరులు లేకుండా చూడాలని, ఎటువంటి గొడవలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ సమయస్ఫూర్తితో సమర్ధవంతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని, ఎన్నికల అనంతరం ఈవిఎం బ్యాక్స్‌ను స్ట్రాంగ్ రూమ్ వద్దకు చేర్చు వరకు బందోబస్తు ఏర్పాటు చేసుకొని అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందికి పోలీస్ అబ్జర్వర్ సూచించారు.

క్యూ లైన్‌లో నిల్చొని.. ఓటేసిన కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

క్యూ లైన్‌లో నిలుచున్న కలెక్టర్

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సంతపేటలోని ఎంపిడిఒ కార్యాలయానికి ఎదురుగా ఉన్న ప్రభుత్వ బాలుర వికలాంగుల వసతి గహంలో ఏర్పాటు చేసిన 157వ నెంబరు పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు వేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 2183 పోలింగ్ కేంద్రాలలో 14వేల మందికి పైగా పోలింగ్ సిబ్బందిని విధులకు కేటాయించినట్లు తెలిపారు. రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును అర్హులందరూ వినియోగించుకునేలా జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలతో పెద్ద ఎత్తున ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చారని కలెక్టర్ వివరించారు. ఇదే పోలింగ్ కేంద్రంలో తొలిసారి ఓటు హక్కును వినియోగించుకున్న ఒక యువతితో కలిసి కలెక్టర్ సెల్ఫీ పాయింటులో ఫోటో దిగారు.

చీరాలలో ఉద్రిక్త వాతావరణం

- టిడిపి అభ్యర్థి కొండయ్య కారు అద్దాలు ధ్వంసం చేసిన వైసిపి కార్యకర్తలు
- కాంగ్రెస్ అభ్యర్థి ఆమంచి జీపు కూడా ధ్వంసం

ప్రజాశక్తి-చీరాల, బాపట్ల జిల్లా

పోలింగ్ సందర్భంగా చీరాల నియోజక వర్గంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. చీరాలలో వైసిపి, టిడిపి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మధ్య త్రిముఖ పోటీ నెలకొన్న నేపథ్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు పోటాపోటీగా జరిగాయి. ప్రచారాల సందర్భం గా పెద్దగా గొడవలు జరగలేదు గానీ పోలింగ్‌లో మాత్రం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఘర్షణలు చోటు చేసుకున్నాయి. చీరాల మండలం, గవిని వారిపాలెంలో పోలింగ్ బూత్‌ల వద్ద గొడవ జరిగింది. పోలింగ్ సరళిని పరిశీలించేందుకు అక్కడకు వెళ్లిన టిడిపి అభ్యర్థి ఎంఎం కొండయ్య సమక్షంలో గ్రామం లోని వారు రెండు గ్రూపులుగా విడిపోయి ఘర్షణ పడ్డారు. కొండయ్య కారుపై రాయి విసరడంతో కారు అద్దాలు పగిలిపోయాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి ని అదుపులోకి తెచ్చారు. పోలీసులు అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ టిడిపి కార్యకర్తలు నిరసన తెలిపారు.

చీరాల కాంగ్రెస్ అభ్యర్థి ఆమంచి కృష్ణ మోహన్‌పై పట్టణంలోని ఆనందపేటలో వైసిపి కార్యకర్తలు దాడికి యత్నించారు. ఈ ఘటనలో ఆమంచి జీప్ అద్దాలు ధ్వంసం అయ్యాయి. అంతకు ముందు పట్టణంలోని 5 వార్డు వద్ద ఉన్న పోలింగ్ బూత్ వద్దకు వెళ్లిన ఆమంచి అక్కడ ఉన్న వార్డు వైసిపి ఇన్‌ఛార్జి అంకమ్మరావుతో వాగ్వివాదానికి దిగి.. చేయిచేసుకున్నట్లు తెలిసింది. వైసిపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన వారు గొడవ పడ్డారు. ఆమంచికి చెందిన జీప్ అద్దాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

మాజీ ఏఎంసి చైర్మన్ గ్రేగోరికి తీవ్రగాయాలు

డీఎస్పీ దాడి చేశారని ఆమంచి అనుచరులు ఆరోపణ

ప్రజాశక్తి-చీరాల

చికిత్స పొందుతున్న గ్రెగోరి

జరిగిన అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలో మూడు పార్టీలకు సంబంధించి పలుచోట్ల ఘర్షణలు తలెత్తాయి. ఈ నేపద్యంలో సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ కొత్తపేటలోని వారి బంధువుల ఇంటి వద్ద ఉన్నారు. అయితే పోలీసుల బందోబస్తు క్రమంలో డిఎస్పి బేత పూడి ప్రసాద్ ప్రత్యేక పోలీసు బలగాలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గస్తీకాస్తు అక్కడే ఉన్నారు. అయితే ఏం జరిగిందో తెలియదు గానీ మాజీ ఏఎంసీ చైర్మన్ మార్పు గ్రేగోరి రక్తపు గాయాలతో పట్టణంలోనే ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స నిమిత్తం చేరారు. ఈ విషయంపై ఆమంచి అనుచరులు మాట్లాడుతూ స్థానిక డిఎస్పి ఉద్దేశపూర్వకంగానే దాడి చేసి గాయపరిచారని వారు ఆరోపించారు. ప్రస్తుతం గ్రేగోరి పరిస్థితి నిలకడగా ఉంది. కొత్తపేట బంధువులు ఇంట్లో ఉన్న ఆమంచి కృష్ణమోహన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోని పందిళ్ళ పల్లిలోని ఆయన స్వగృహంకు తరలించి అక్కడ హౌస్ అరెస్టు చేశారు.

దాడుల సంస్కృతి మంచిది కాదు : సిపిఎం

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని, అయితే చీరాల కాంగ్రెస్ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్, మరియు టీడీపీ అభ్యర్థి ఎంఎం కొండయ్యపై వైసీపీ వర్గీయుల దాడులు దుర్మార్గం అని ప్రజాస్వామ్య వ్యవస్థలో దాడులు సంస్కృతి మంచిది కాదని సిపిఎం డివిజన్ కార్యదర్శి బాబూరావు తెలిపారు. చీరాలలో కాంగ్రెస్, టీడీపీ అభ్యర్థులపై జరిగిన దాడిని సీపీఎం చీరాల పట్టణ కమిటీగా ఖండిస్తున్నామన్నారు.

ఓటెత్తిన ఒంగోలు జనం

ఒంగోలులో ఓటర్లకు అభివాదం చేస్తున్న దామచర్ల

- 72.68 శాతం పోలింగ్ నమోదు
- బారులు తీరిన మహిళా ఓటర్లు
- ఒంగోలు అసెంబ్లీలో పోలింగ్ ప్రశాంతం

ఒంగోలులోని సెయింట్ జేవియర్స్ స్కూల్‌లో క్యూ కట్టిన ఓటర్లు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్, ఒంగోలు సబర్బన్

ఒంగోలులో ఓటేసేందుకు ఓటర్లు పోటెత్తారు. సోమవారం ఉదయం ఆరుగంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు. గత సాధారణ ఎన్నికలతో పోల్చుకుంటే ఈ ఎన్నికల్లో ఓటేసేందుకు మహిళలు, యువతీ, యువకులు ఎక్కువ ఆసక్తి కనబరిచినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాలు, దేశాలలో నివాసం ఉండే వారు కూడా ఈ ధపా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఓటర్లు తండోపతండాలుగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. సాయంత్రం ఆరుగంటలు దాటినా కొన్ని పోలింగ్ కేంద్రాలలో వందల కొలది ఓటర్లు క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఆరు గంటలలోపు క్యూలైన్‌లో ఉన్న వారికి ఓటేసే అవకాశాన్ని అధికారులు కల్పించారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో 259 పోలింగ్ కేంద్రాలు ఉండగా 2,40,242 మంది ఓటర్లు ఉన్నారు. సాయంత్రం 6 గంటల లోపు 1,74,607 మంది ఓటర్లు వారి ఓట్లు వేయగా 72.68 శాతం పోలింగ్ నమోదైంది. లాయర్‌పేట ఎస్ఎస్ఎన్ జూనియర్ కళాశాల 152వ నెంబర్ పోలింగ్ బూత్‌లో ఒంగోలు ఎమ్మెల్యే, వైసిపి అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈనేపథ్యంలో అక్కడ చిన్నపాటి ఘర్షణ వాతావరణం నెలకొంది. బాలినేని శ్రీనివాసరెడ్డి వెంట పలువురు వైసిపి కార్యకర్తలు పోలింగ్ బూత్ లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించగా అక్కడే ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు అభ్యంతరం తెలిపారు. దీంతో వైసిపి, టిడిపి కార్యకర్తల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు జోక్యం చేసుకొని ఇరువర్గాలను అక్కడ నుంచి పంపించారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

పలువురు ప్రముఖులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ ఒంగోలు ఎంపిడిఒ కార్యాలయం ఎదురుగా ఉన్న వికలాంగుల బాలుర వసతిగృహంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ఓటు వేసిన ఓ యువతితో సెల్ఫీ పాయింట్‌లో ఫొటో దిగి జిల్లా ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి రాంనగర్ 2వ లైన్‌లోని మున్సిపల్ హైస్కూలులో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాగుంట సతీమణి గీతలత, కుమారుడు నిఖిల్ రెడ్డి, కీర్తిశేషులు మాగుంట సుబ్బరామరెడ్డి మనుమడు సుబ్బరామరెడ్డి ఓటు వేశారు. టిడిపి- బిజెపి-జనసేన పార్టీ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు, ఆయన సతీమణి నాగసత్యలత, కుమార్తెలు అనీషా లక్ష్మి, తనూజ లక్ష్మి రాంనగర్ 2వ లైన్‌లోని మున్సిపల్ హైస్కూలులో ఓట్లు వేశారు. వైసిపి అభ్యర్థి బాలినేని శ్రీనివాస రెడ్డి, ఆయన సతీమణి శచీదేవి, కుమారుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి, ఆయన భార్య కావ్య ఎస్ఎన్ఎన్ జూనియర్ కళాశాలలో 152 బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా ఇండియా వేదిక ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుధాకర రెడ్డి యర్రజర్లలో ఇండియా వేదిక ఒంగోలు అసెంబ్లీ తురకపల్లి నాగలక్ష్మి కొత్తపట్నం జడ్పీ హైస్కూలులో ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో పాటు పలువురు ప్రముఖ వైద్యులు, న్యాయవాదులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు క్యూలైన్‌లలో నిలబడి వారి ఓటు హక్కును వినియోగించుకోవటం గమనార్హం.

ఫలించిన కలెక్టర్, జిల్లా ఎస్‌పి కృషి

కేంద్ర ఎన్నికల సంఘం ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గాన్ని సమస్యాత్మక నియోజకవర్గంలో ప్రకటించటంతో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్‌కుమార్, జిల్లా ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్ చేసిన కృషి ఫలించింది. కలెక్టర్ దిశా నిర్ధేశంలో జిల్లా ఎస్‌పి పోలీస్ అధికారులు, కేంద్ర సాయుధ బలగాలు పహారాలో ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఒంగోలు ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సాయుధ దళాల పహారా, పెట్రోలింగ్ టీమ్‌ల నిరంతర పర్యవేక్షణ, చిన్న సంఘటన జరిగినా క్షణాలలో స్పందించటంతో గొడవలను దాదాపు నివారించగలిగారు. సాయంత్రం 6 గంటల తరువాత సెయింట్ ఆగ్జిలియం హైస్కూలు వద్ద వైసిపి-టిడిపి నాయకులు గొడవ పడటాన్ని కమాండ్ కంట్రోల్ నుంచి గమనించి పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వటంతో ఇరు వర్గాలను చెదరగొట్టారు.

ఒంగోలులో ఓటర్లకు అభివాదం చేస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు అసెంబ్లీలో పోలింగ్ సరళి ఇలా..

ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో ఉదయం మందకొడిగా పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం 9 గంటలకు 12.5 శాతం నమోదు కాగా, 11 గంటలకు 26.92 శాతం, మధ్యాహ్నం 1 గంటకు 38.16 శాతం నమోదైంది. మధ్యాహ్నం 3 గంటలకు 50.66 శాతం, సాయంత్రం 6 గంటలకు 72.68 శాతం పోలింగ్ నమోదు అయింది. క్యూలైన్‌లలో ఓటర్లు ఉండటంతో పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉంది.